

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 15 మే 2025




## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గృహ నిర్మాణాలకు సంబంధించి జిల్లాలో యాక్టివ్ బెనిఫిషియారీలను గుర్తించి వారిచే గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో గృహనిర్మాణ పురోగతిపై హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాల పట్ల సరియైన యాక్టివ్ బెనిఫిషిరీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి



మిగతా 2లో

### ముఖ్యమంత్రి కుప్పం పర్యటన సందర్భంగా

## ముఖ్యమంత్రి నివాసం, పరిసర ప్రాంతాల పరిశీలన

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈనెల 25వ తేదీన తన సొంత గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడానికి కుప్పానికి విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నివాసం, పరిసర ప్రాంతాలను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు పరిశీలించి భద్రతాఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రజా సమూహం ఎక్కువగా కేంద్రీకృతమయ్యే ప్రాంతాలు, రూట్‌మ్యాప్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ఏర్పాట్లు, ఫైర్ సేఫ్టీ, ఎంబులెన్స్‌లు తదితర సౌకర్యాలను ఎస్పీ

మిగతా 2లో



## 18న పీఎస్ ఎల్వీ సీ-61 ప్రయోగం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈనెల 18న ఉదయం 6.59 నిమిషాలకు పీఎస్ ఎల్వీ సీ-61వ ప్రయోగాన్ని నిర్వహించేందుకు షార్ శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ యొక్క రాకిట్ ద్వారా 1710 కిలోల బరువు కలిగిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాంతో రూపొందించిన ఏ ఏర్త్ అబ్జర్వేషన్ శాట్‌లైట్ (రిశాట్-1బి) అనే ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. ఈ ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్‌సింథటిక్ అపార్చర్ రాడార్ పగలు, రాత్రి సమయాల్లోనే కాకుండ వాతావరణ పరిస్థితుల్లో కూడా భూమి యొక్క

మిగతా 2లో

## సచివాలయ రికార్డులను పరిశీలించిన కమిషనర్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఎన్.ఎస్.పేట 10వ సచివాలయంను బుధవారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు రికార్డులు పరిశీలించి ప్రభుత్వ పథకాలను సకాలంలో ప్రజలకు అందించాలని సిబ్బందికి సూచించారు అలాగే ప్రజలకు వివధ సర్టిఫికెట్ల మంజూరులో ఎలాంటి అలసత్వం చేయరాదని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. విధులకు సకాలంలో హాజరు కాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.








## స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా వైద్య సేవలు

### టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా వైద్యసేవలు అందిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన స్విమ్స్ సమావేశ మందిరంలో బుధవారం గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా సేవలు అందించేందుకు గత మూడు నెలల నుండి మాజీ టిటిడి ఈఓ ఐవి సుబ్బరావు అధ్యక్షతన వేసిన ప్రత్యేక ఎక్స్‌ఫర్ట్ కమిటీ అధ్యయనం చేసి నివేదికను సమర్పించిందన్నారు. ఈ నివేదికలో మౌళిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు, మరింత ఉన్నతంగా వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణుల సేవలు, నిధుల సేకరణ తదితర అంశాలపై నివేదిక సమర్పించిందన్నారు. ఎక్స్ ఫర్ట్ కమిటీ నివేదికపై టిటిడి బోర్డులో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. స్విమ్స్ అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇస్తున్న ఎక్స్ ఫర్ట్ కమిటీ ఛైర్మెన్ డా. ఐ.వి. సుబ్బారావు, ఇతర సభ్యులను టిటిడి ఛైర్మెన్ కోరారు. టీటీడీ ఈఓ జె.శ్యామల రావు మాట్లాడుతూ, స్విమ్స్ చాలా ప్రతిష్టాకమైనదని, 2021లో టిటిడిలోకి స్విమ్స్‌ను అప్పగించారని, స్విమ్స్‌కి టిటిడి నుండి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, సంవత్సరానికి రూ.60కోట్ల గ్రాంట్‌తో పాటు ఎంప్లాయ్ హెల్క్ స్కీం, ప్రాణదాన ట్రస్ట్, వివిధ రకాల ట్రస్టల ద్వారా సుమారు రూ.100కోట్లుకు పైగా సపోర్ట్ చేస్తున్నామన్నారు. స్విమ్స్ అనేది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్థాపించబడిందని, సంవత్సరానికి 18 వేల సర్జరీలు, దాదాపు 4.50 లక్షలుకు పైగా ఔట్‌పేషెంట్లు, 47వేల ఇన్ పేషెంట్లు వైద్యసేవలు పొందుతున్నారని, ఇందులో పేదలే



మిగతా 8లో




# గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించాలని, లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ఋణాల మంజూరుపై అవగాహన కల్పించి త్వరితగతిన గృహ నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో సమన్వయం చేసుకుని గృహ నిర్మాణాల పురోగతిని సమీక్షించుకోవాలని ఆదేశించారు. జిల్లాకు మొత్తం 77,366 గృహాలు మంజూరు కాగా ఇందులో 50,539 గృహాలు పూర్తి కాగా 8,562 గృహాలు పునాది స్థాయిలో, 4,504 గృహాలు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన గృహాలకు సంబంధించి ఎఫ్‌టీఓలు జనరేట్ చేయాలని సూచించారు. ఎఫ్‌టిఓ జనరేట్ చేసిన బిల్లుల చెల్లింపు త్వరితగతిన జరుగుతున్నవని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, హౌసింగ్ ఈఈ, డిఈ, ఏలు పాల్గొన్నారు.

## సాయిరాం వృద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గమళ్ళపాలెంలోని ఓం సాయిరాం వసతి గృహంలోని నిరాశ్రయలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మయూరి శ్యామ్ యాదవ్ సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

## వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో రెండు చోట్ల జరిగిన సంఘటన్లో ఇద్దరుమృతి చెందారని రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం గూడూరు చెరువులో ద్విచక్ర వామన షోరూంల ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తి (50) మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో సంఘటన స్థలంలో మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో లభించిన ప్రధమిక ఆధారాలను బట్టిఇ తాగిన మత్తులో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి నీటిలో పడి మృతి చెంది ఉంటారని పేర్కొన్నారు. వివరాలు తెలియదని సమాచారం తెలిస్తే పోలీసులను సంప్రదించాలన్నారు. అదేశిదంగా మండల పరిధలోని గాంధీనగర్ టిడ్కో గృహ సముదాయంలో రషీద్‌లో కలసి సహజీవనం చేస్తున్న హేమలత అనే వివాహిత కలహాలతో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. రెండు సంఘటనలపై కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చెరువు మృతి చెందిన స్థలాలన్ని డిఎస్‌పి గీతాకుమారి పరిశృలించారు.



## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పశువుల పాల ఉత్పత్తిని పెంచడంతోపాటు వాటి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సిడీ ధరలపై పశువుల దాణాను పంపిణీ చేస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి మండలాధ్యక్షుడు ప్రవేట్ కుమార్ రెడ్డి చెప్పారు.బుధవారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో ఆయన టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివంతో కలిసి పలువురు ఎస్సీ ఎస్టీ పాడి రైతులకు సబ్సిడీ ధరలపై పశువుల దాణాను పంపిణీ చేశారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్ర రూపం దాల్చడంతో పశువుల దాణా లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.తెల్ల రేషన్ కార్డు ఉన్నఎస్సీ ఎస్టీ పాడి రైతులందరికీ 50 శాతం రాయితీ ధరలపై పశువుల దాణా ఇస్తున్నామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తిని పెంచాలన్నారు. వెటర్నరీ డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ 50 కిలోల పశువుల దాణా బ్యాగు సబ్సిడీ పోను రైతులు 555 చెల్లించాలన్నారు. అంతకుమునుపు ఎస్సీ ఎస్టీ పాడి రైతులు 8 మందికి పశువుల దాణా బ్యాగులను అందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ షణ్ముగం రైతులు పలువురు పాల్గొన్నారు.

## దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారిగా డాక్టర్ హర్షవర్ధన్



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని దాసుకుప్పం ప్రాథమికఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా డాక్టర్ హర్షవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ గుణశేఖర్, మురళీకృష్ణ ఉన్నత చదువుల కోసం వెళ్లడంతో వైద్యుల పోస్టు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వైద్యుల నియామకాన్ని చేపట్టింది. ఇందులో భాగంగానే దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారిగా డాక్టర్ హర్షవర్ధన్ నియమితులయ్యారు. ఈ క్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ వైద్యులుగా పని చేస్తున్న అరుణ్ కిషోర్ కూడా కొనసాగనున్నారు. డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్య లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తామన్నారు.

# ముఖ్యమంత్రి కుప్పం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నివాసం, పరిసర ప్రాంతాల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. పర్యటనకు భద్రత కల్పించాల్సిన అధికారులు, పోలీసు బలగాలకు అవసరమైన దిశానిర్దేశం అందజేశారు. స్థానిక పోలీస్ అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం, స్పెషల్ బ్రాంచ్ బలగాలతో కలిసి సమన్వయంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, నిరుపదంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం డి.ఎస్పీ పార్థసారధి, కుప్పం అర్బన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, రూరల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.



## 18న పీఎస్ ఎల్వీ సీ-61 ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి)

ఉపరితలాన్ని అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలను సంగ్రహి స్తుంది. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్, మధ్య ఉన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఉపగ్రహం భారత దేశ సైన్యానికి అత్యంత కష్టమైన సమాచారాన్ని అందించనుంది. ఇప్పటి వరకు ఉన్న ఈఓఎస్ ఉపగ్రహాల సీరిస్ కంటే ఈ ఉపగ్రహంలో అత్యంత అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఫెలోడ్స్‌ను అమర్చి పంపనున్నారు. భారత సైన్యానికి కావలసిన పూర్తి స్థాయి సమాచారాన్ని ఈ ఉపగ్రహం అందిస్తుంది. ఉగ్రవాదుల శిభిరాలను. ఉగ్ర కార్యకలాపాలను కూడా అత్యంత రిజల్యుషన్ కలిగిన చాయా చిత్రాలను తీయడమే కాకుండ సరహద్దుల్లో శత్రు సైన్యాల కదలికలను గూర్చి చేర వేస్తుంది. ఇందులోనే టెస్టు వహికల్ డీ-2 డీ-టీవీ డీ-2 మిషన్ కూడ రోదసిలోకి పంపనున్నారు. ఇది అబార్డే ద్రుస్యాలను కనుగొనుటకు. గగన్ యాన్ క్రూ ఎస్కేప్ సంస్థను ప్రద ర్శించడానికి రూపొందించి ప్రయోగ నుంచనున్నారు. భారత దేశం మొట్ట మొదటి మానవ అంతరిక్ష ప్రయాణానికి ప్రణాళిక చేయబడిన విదానాలను అనుసరించే క్రూ మాడ్యూల్ కోసం టెస్టు వెహికల్- డి2 ప్రయోగాన్ని ఈరేకెట్ ద్వారానే చేయడానికి సిద్ధం అవుతున్నారు. అంతాసక్రమంగా జరిగితే ఈనెల 18న ఉదయం 6 గంటల 59 నిమిషాలకు ప్రయోగాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# వేతనాలు అందక ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది వెతలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్)లో వేతనాలు అందక సిబ్బంది వెతలు పడుతుంటే పనులు చేసిన వారు బిల్లులు పడక అవస్థలు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో ఇటీవల శరవేగంగా పనులు చేస్తున్నారు. ఉపాధి పనులు చేస్తున్న పరిమాణం బట్టి మెటీరియల్ కాంపోటనెంట్ కింద నిధులు మంజూరు చేస్తారు. ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. అయితే పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని తెలిసింది. ఉపాధి హామీ పథకంలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులలతోపాటు ఇతర సిబ్బందికి వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్‌ను నిర్వీర్యం చేసిందని ఇప్టపి ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామాలకు ఉపాధి నిధులు మంజూరు చేశారు. పనులు ప్రారంభించిన మొదటి రెండు వారాలు పిఆర్ అధికారులు నమోదు చేసిన బిల్లులు సకాలంలో పడగా తర్వాత నుంచి పనులు చేసిన వారికి చుక్కలు చూపిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న ఫారం పాండ్ల నిర్మాణం, పశువులకు నీటి తొట్టెల నిర్మాణం, పండ్లు, పూల తోటల పెంపకం పొలాలకు ఇరువైపులా మొక్కలు నాటడం, ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం, సీసీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన మెటీరియల్ కొనుగోలు నిధులు గత ఏడాది డిసెంబర్ నుండి మంజూరు కాలేదు.

ఈ నిధులు విడుదల కాక అవస్థలు పడుతుంటే అధికారులు కొంది స్థాయి సిబ్బందిపై ఒత్తిడి చేస్తూ పనులు చేయించగా ఇపుడు ఏమీ చేయలేక చేతులు ఎత్తేస్తున్నారు. తిరగి మరో దపా ఉపాధి హామీ పనులు మంజూరవుతున్నాయని ఈ సారి స్మశానాలు, ఎస్సి, ఎస్టి కాలనీల్లో పనులు చేయాలని సూచిస్తున్నారు. మొదటి వాటికే బిల్లులు చెల్లించక పోవడంతో పనులు చేసేందుకు వెనకడుగు వేస్తున్న అధికార పార్టీ నాయకులను చేయాల్సిందే అన్నట్లు ఒత్తిడి చేస్తుండడం విశేషం. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి జిల్లావ్యాప్తంగా ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనాలు విడుదల చేయడంతో పాటు మెటీరియల్ కొనుగోలు నిధులను విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మారెమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. బ్యాండ్ వాయిద్యాలతో పురవీధుల గుండా గంగమ్మ తల్లి అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వచ్చినారు. వడ్డెర సంఘం కులస్తులు భక్తిశ్రద్ధలతో ఆలయం వద్దకు చేరుకున్నారు.అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం కులస్తులు భారీ సంఖ్యలో హాజరైనారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎస్పీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగమ్మ జాతర బందోబస్తు సందర్భంగా పలమనేరులో జరిగే గంగమ్మ జాతరకు ఏర్పాట్లను పర్యవేక్షించడానికి చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు బుధవారం మధ్యాహ్నం తిరుపతి గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చైర్మన్ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన గంగమ్మ తల్లిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఆయన ఆయన మాట్లాడుతూ అదే విధంగా గంగమ్మ దేవాలయంలో క్యూలైన్లు ఏర్పాటు,ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. తన సెల్లుకు లైవ్‌లో వచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లను డీఎస్పీ ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు. సీఐ నరసింహారాజు, ఎస్సై స్వర్ణతేజ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు



తీసుకున్నారు. గంగమ్మ తల్లి విగ్రహం వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగింది. ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట పలమనేర్ సబ్ డివిజన్ అధికారి దేగల ప్రభాకర్, సీఐ నరసింహారాజు, గంగవరం సిఐ ప్రసాద్, పలమనేరు అర్బన్ ఎస్సై స్వర్ణ తేజ, ఇంటిలిజెంట్ ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ సేవలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన గంగమ్మ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి హారతి ఇచ్చి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్తులు చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కి స్వాగతం పలికి పూలమాల, శాలువతో సత్కరించారు.

## పచ్చికాపలం వైద్యాధికారిగా చెంగా రెడ్డి



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా కం దాటి చెంగారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ వైద్యాధికారినితో కొనసాగుతుండేది. జిల్లా అధికారులు కందాటి చెంగారెడ్డిని నియమించారు.

## ఎం బండపల్లి లో ఓం శక్తి విన్యాసాలతో గంగమ్మ నిమజ్జనం

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం బండపల్లి లో బుధవారం ఓం శక్తి విన్యాసాలతో గంగమ్మ తల్లి నిమజ్జనం జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం శక్తి విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఓం శక్తి భక్తులు ట్రాక్టర్లను లాగడం క్రేన్లపై విన్యాసాలు చేయడం. పెద్ద పెద్ద సూలాలను నోటిపై. వీపున గుచ్చుకొని భక్తిశ్రద్ధలతో విన్యాసాలు చేయడం భక్తులందరినీఆకట్టుకున్నాయి. ప్రజలు ఓం శక్తి మాలలు వేసిన శక్తి దగ్గర ఆశీర్వాదాలు తీసుకున్నారు. కనివిని ఎరుగని రీతిలో గంగమ్మ నిమజ్జనంనిర్వహించారు. భక్తులందరికీ కార్యనిర్వహకులు మజ్జిగ పంపిణీ చేశారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పూతలపట్టు పోలీసులు చర్యలు చేపట్టారు.





## జాతర వైభవంగా ముగిసిన గంగ జాతర

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం లోని ఆలత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఈడిగపల్లి గ్రామంలో వైభవంగా గంగ జాతర నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పుర్వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా విచిత్ర వేసి దారంలో నిర్వహించారు సాయంత్రం అమ్మవారికి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ దేవత గంగమ్మ జాతర వేడుకల్లో మాజీ ఎంపీపీ, తెలుగు రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, అతని తనయుడు మాదిరాజు మురళీకృష్ణ గంగ జాతరలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రుక్కుబాబు, మురళీకృష్ణ, రాజుగోపాల్, సర్పంచ్ పరందం నాయుడు, మాజీ సర్పంచ్ భూపతి నాయుడు, రమేష్, ప్రసాద్, సుమన్ పాల్గొన్నారు.





## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

### లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహించే ముఠా అరెస్ట్ : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అటువంటి పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం చిత్తూరు నగరం లోని 9వ వార్డు భరత్ నగర్ కాలనీ నందు ఒక ప్రైవేటు ఇంట్లో నుంచి లింగ నిర్ధారణ పరీక్ష నిర్వహించడానికి వచ్చిన వారిని డెకాయిట్ ఆపరేషన్ల భాగంగా గుర్తించారు. ఈ ఆపరేషన్ నందు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకునేందుకు వచ్చిన వారినిగుర్తించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో గర్భస్థ లింగ నిర్ధారణ చేసే సంబంధిత పరికరాలను ఇల్లు ను సీజ్ చేసి కేసు నమోదు చేయమని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ అంశానికి సంబంధించి డిఎం అండ్ హెచ్ ఓ ,డి సి హెచ్ ఎస్ లకు నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకునేందుకు 11 మంది మహిళలు ఆ సమయంలో సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలిసినా కూడా ఇలా చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ ఆపరేషన్ నందు చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, తహసిల్దారు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రవాణా శాఖ మంత్రికి ఆర్టీసీ అధికారుల ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం తిరుపతి పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర క్రీడలు,రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి తిరుపతి జిల్లా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. తాజాగా జిల్లా ప్రజా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కె.వెంకటరావు,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.విశ్వనాథ్,చీఫ్ మెకానికల్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.బాలాజీ రవాణా శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## జాతరలో నగరపాలక సంస్థ విస్తృత సేవలు

**- షిఫ్టుల వారీగా, నిరంతరాయంగా పారిశుద్ధ్య పనులు**
**- పర్యవేక్షించిన కమిషనర్ పి. నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** చిత్తూరు నగరంలో జాతరలు పురస్కరించుకొని నగరపాలక అధికారులు, సిబ్బంది, కార్మికులు విస్తృతంగా సేవలందించారు. జాతరకు ముందు రోజు నుంచే షిఫ్టుల వారీగా విధులు కేటాయించి పారిశుధ్యం, నీటి సరఫరా పనులు నిరంతరయంగా చేపట్టారు. నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆరోగ్య అధికారి డా. పి.లోకేష్ పర్యవేక్షణలో ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది, కార్మికులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, కార్మికులు షిఫ్టులు వారిగా విధులు నిర్వహించారు. బజారు వీధిలోని నడివీధి గంగమ్మ, కొంగారెడ్డిపల్లి, గిరింపేట, సంతపేట, దొడ్డిపల్లి, మురకంబట్టు, ఓబనపల్లి, గంగా కాలనీ, మంగసముద్రం హౌసింగ్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గంగమ్మ జాతరల వద్ద పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా నడివీధి గంగమ్మ, కొంగారెడ్డిపల్లి, గిరింపేట, సంతపేట, దొడ్డిపల్లి, మురకంబట్టు జాతర్ల వద్ద నిరంతరం శుభ్రతా పనులు చేపట్టారు. భక్తుల సమర్పించిన అంబిలిని ఎప్పటికప్పుడు తరలించారు. భక్తులు తిరగాడే ప్రాంతంలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు. భక్తులకు నీటి సరఫరాను అందుబాటులో ఉంచారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించారు. జాతర జరిగే ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి, భక్తులకు వైద్య సేవలు అందించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ద్రావణాలను పంపిణీ చేశారు. నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా లోకేష్ బుధవారం ఉదయం నడివీధి గంగమ్మ, కొంగారెడ్డిపల్లి, సంతపేట ప్రాంతాల్లో పర్యటించి పనులను పర్యవేక్షించారు.






## గంగ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే భాను

**నగరి మేజర్‌న్యూస్ :** నగరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నెత్తం కండ్రిగ జాతరలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర నిర్వాహకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం కరకంతాపురం, మూలనత్తం లలో కూడా జాతర సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్నారు.



## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన గ్రామ దేవత ముత్తి గంగమ్మ

**పెనుమూరు మేజర్‌న్యూస్:** గ్రామ దేవతగా వెలసిన మా గ్రామ దేవతముత్తి గంగమ్మ తమ భక్తులను అమ్మ తల్లి... చల్లగా చూడమ్మా అంటూ మండలంలోని ఉగ్రాణం పల్లి గ్రామ దేవతకు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. గంగ జాతరలో భాగంగా బుధవారం గ్రామ దేవత అయిన ముత్తి గంగమ్మ ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక అర్చన అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు అంతా కలిసి అమ్మ వారికి సారెను పెద్ద ఎత్తున ఊరేగింపు మేళతాళాల మధ్య బాణా సంచాలు కాలుస్తూ అమ్మవారికి సమర్పించారు. అనంతరం గ్రామ పిన పెద్ద అయినా ఐరాల గుణశేఖర్ రెడ్డి గ్రామ దేవత అయిన ముత్తి గంగమ్మ కు సాంప్రదాయ బద్ధంగా తొలి పూజలు చేపట్టారు. దీంతో గ్రామ దేవత అయిన ముత్తి గంగమ్మ ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దీంతో భక్తులు ఆలయ ముంగిట భక్తులకు అంబిళ్ళు వచ్చినారు, గండి దీవులు, కుంభకోడు, పొర్లుదండాలతో మరి కొంతమంది భక్తులు అమ్మవారి ముక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయ నిర్వహకులు ఉదయం నుండి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. దీనికి తోడు ఆలయ పరంగాణంలో అమ్మవారి తమ కోరిక చెల్లింపుల్లో మేకపోతులు, కోళ్లు, బలిదానం చేపట్టారు. ఈ గంగమ్మ జాతరలో భాగంగా ఉగ్రాణం పల్లె గ్రామ దేవత అయిన ముత్తి గంగమ్మను దర్శించుకునేందుకు పెనుమూరు పూతలపట్టు, ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం మండలం నుండి కాకుండా కర్ణాటక రాష్ట్రం తమిళనాడు రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తులతో పోటెత్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరాల మురళీ కుమార్ రెడ్డి, రాజారెడ్డి , కనకరాజులు రెడ్డి, ధనంజయ రెడ్డి, రామచంద్రారెడ్డి, పవన్ కుమార్, ప్రవీణ్, రాజేష్ ,చక్రి ,ధీరజ్ రెడ్డి రమణారెడ్డి, దేవి, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# మెప్మా ద్వారా స్వయం సహాయక మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతాలలో గల పేద మహిళల ఆర్థిక సాధికారికత లక్ష్యంగా.. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు ముద్ర, స్టాండప్ ఇండియా వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలను అందించి వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచవచ్చని అందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందించే బ్యాంకు లింకేజీ, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ మౌర్య, మెప్మా పీడీ రవీంద్ర, ఎల్‌డిఎం. విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘా లలోని మహిళలు మెప్మా ద్వారా ఆర్థిక సహాయంతో పాటు వారికి ఉన్నటువంటి యూనిట్ల ద్వారా అభివృద్ధి చెందడంతో పాటు నూతన యూనిట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రాపిడ్ వెహికల్స్, తృప్తి క్యాం టీన్, టూరిజం సర్వీసెస్, అమృత మిత్ర వంటి స్పెషల్ ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా ఎక్కువ మంది మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకు సంబంధించిన లక్ష్యాలతో పాటు పూర్తిచేయాలని తెలిపారు. స్వ యం సహాయక సంఘాల సభ్యులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉపాధి కల్పించడం వలన ఆర్థిక అభివృద్ధి తో పాటు మహిళా సాధికారత సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలచే పెట్రోల్ బంకు నిర్వహణకు సంబంధించిన స్థల సేకరణ చేపట్టి పెట్రోల్ బంకు ఏర్పాటు కు సంబంధించిన పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్ రావు, ఇతర మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



# జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు బుధవారం కుప్పం పట్టణంలో పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన పట్టణంలో వెలసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రావిడ కూడలిలో వెలిసిన అమ్మవారి జాతరకు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా జాతర సమయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు వహించాలని పోలీసులను ఆదేశించారు. అమ్మవారి భక్తాదులు, స్థానిక ప్రజలు సైతం జాతర ప్రశాంత వాతావరణంలో జరగడానికి ఆలయ నిర్వాహకులకు, పురపాలక సంఘం, పోలీసు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పార్థసారథి, పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ అధ్యక్షులు రవిచంద్రబాబు, కమిటి సభ్యులు, మణి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** మండల తాహసిల్దారు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఇళ్ల పట్టా కార్యక్రమమునకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘన స్వాగతంతో ఆహ్వానించడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో నిరుపేద కుటుంబాలకు అందవలసిన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అందజేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని అలాగే ఎప్పటికప్పుడు వారి సమస్యలను తీరుస్తుందని చెప్పడం జరిగింది. అలాగే రెవెన్యూకు సంబంధించిన ప్రతి సమస్యను ప్రజలు తాహసిల్దార్ వారి దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అలాగే వారి సమస్యలను త్వరగా పరిష్కరించేలా ప్రయత్నించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మండల తాహసిల్దారుకు సూచించడం జరిగింది. ప్రతి రెవెన్యూ అధికారి ప్రజా సమస్య పరిష్కారం కోసం పనిచేయాలని అలాగే వారికి చెరువులో ఉండాలని కోరడం జరిగింది. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసినటువంటి పథకాల గురించి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రజలకు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినటువంటి మాటలను కొనియాడుతూ ఆయన చెప్పినటువంటి మాటలను జరిగింది.



ప్రజాపక్షానే ఎప్పుడు నిలుస్తానని మరియు ఆయన చేసినటువంటి పలు అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మల్లికార్జున్ రెడ్డి, జయరామరెడ్డి, అవసరం సురేష్ రెడ్డి, రాయిపేడు సర్పంచ్ బాలాజీ, మనీ, చంగారెడ్డి, కేశవుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీపీ అగ్రహారంలో గంగమ్మ జాతర



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బీపీ అగ్రహారంలో బుధవారం గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గంగమ్మ ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బీపీ అగ్రహారంలో పండుగ వాతావరణం నెలకొంది. బంధువుల రాకతో ప్రతి ఇల్లు సందడిగా కనిపించింది. ఉదయాన్నే మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని పొంగళ్లు పెట్టారు. గంగమ్మకు ఆలయ పూజారి ప్రత్యేక అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గంగమ్మను స్థానిక భక్తులే కాకుండా పరిస ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక పలువురు ప్రజాప్రతినిధులు కూడా అమ్మవారిని దర్శంచుకున్నారు. రాత్రి నిమజ్జన కార్యక్రమంలో బీపీ అగ్రహారంలో గంగ జాతర ముగిసింది. బిపి అగ్రహారం గంగ జాతర సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసి అగ్రహారం ప్రజల నుండే కాకుండా పలువురు నుండి ప్రశంసలు అందుకున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామం సమయంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడపాటి పళనిస్వామి, ఏపీ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాసులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల బొలిశెట్టి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ. పహల్గాం లో భారత్ పై పాక్ ముష్కరులు దాడి చేయడం ప్రతీకర చర్యగా భారత్ ఆపరేషన్ సింధూర్ తో ముష్కరులను హతమార్చి పాక్ లోని ఉగ్రవాద శిబిరాలపై, ఎయిర్ బేస్ ను భారత వైమానిక దళాలు ధ్వంసం చేశాయి. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు దక్షిణాదిలో ఉన్న సుబ్రమణ్య స్వామి వారి క్షేత్రాలు దర్శించి సైన్యానికి అన్నివిధాలా శక్తిని ఇవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారి చల్లని చూపు రాష్ట్రంపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.







# రెవెన్యూ అధికారులు అన్యాయం చేశారని మహిళ ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు మేజర్‌న్యూస్:** రెవెన్యూ అధికారులు అన్యాయం చేశారని మహిళ మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినసంఘటన బుధవారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే రామసముద్రం మండలంమూగవాడి గ్రామంలో కాపురం ఉంటున్న కుమార్ భార్య నాగమ్మ(43)పూర్వీకుల నుంచి సంక్రమించిన 6 ఎకరాల వ్యవసాయ పొలం ఉన్నది అనిరెవిన్యూ అధికారులు పక్కనే ఉన్నపొలం వారికి అనుకూలంగా తమ పొలంలో దారివేసి 86 సెంట్లు కేటాయించారని మనస్థాపం చెందిన నాగమ్మ బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో టమాటా పంటకు వాడే పురుగుల నివారణకు వాడే మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు నాగమ్మను పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు ఘటన బుధవారం రాత్రి 7 గంటలకు వెలుగులో వచ్చింది

# ఈనెల 17 నుండి 19 వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక వసంతోత్సవాలు

## - 18న స్వర్ణ రథోత్సవం..

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక వసంతోత్సవాలు మే 17 నుండి 19వ తేదీ వరకు జరుగనున్నాయి. మే 18న సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు స్వర్ణ రథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. ఉత్సవర్లను ఆలయంలోని వసంత మండపానికి వేంచేపు చేసి ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్ సేవ, వీధి ఉత్సవం నిర్వహిస్తారు. తొలి రెండు రోజులు శ్రీవారు ఉభయనాంచారులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొంటారు. చివరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి, శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను వేంచేపుగా తీసుకొచ్చి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు.వసంత రుతువులో లభించే పుష్పాలు, ఫలాలను సమర్పించి స్వామివారి దివ్యానుగ్రహం పొందడమే ఈ వసంతోత్సవం అంతరార్థం అని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా మే 17 నుండి 19వ తేదీ వరకు ఆలయంలో కల్యాణోత్సవం ఆర్జిత సేవను టిటిడి రద్దు చేసింది.





## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఆపరేషన్ సిందూర్ ద్వారా విజయం సాధించిన సైనికులకు, దేశ నాయకత్వానికి దైవ బలం ఉండాలని ప్రార్థిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం కొరకు జనసేన పార్టీ తాడేపల్లి గూడెం నియోజకవర్గం శాసన సభ్యులు బోలి శెట్టి. శ్రీనివాస్ విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ శివకుమార్ కావలి, తోట్ట%శీ%బెడు మండల ఇంచార్జి పేట చంద్ర శేఖర్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి,జనసేన నాయకులు మరియు వీరా మహిళలు స్వాగతం పలికారు.

## సతీష్‌కుమార్ గాండ్ల కులస్తుల తరపున సత్కారం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధి కమిటీలో గాండ్ల కులస్తుడైన సతీష్ కుమార్‌కు బోర్డులో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నంకి, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి పి మనోహర్ కి కుప్పం గాండ్ల కులస్తుల తరపున బుదవారం కృతజ్ఞతలు తెలిపారు.కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధి కమిటీలో మెంబర్ గా ఎంపికైన సతీష్ కుమార్‌కు గాండ్ల కులస్తుల తరపున బుధవారం కేసి ఆసుపత్రిలో పెద్దలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ చౌడప్ప గారి ఆధ్వర్యంలో సతీష్ కుమార్ కు శాలువాతో సత్కరించి గాండ్ల కులస్తుల తరపున చిన్నపాటి సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం గాండ్ల కులస్తులు పెద్ద ఎత్తునా పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫేక్ ఫజులుల్లాకు ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఆయన్ను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మున్సిపల్, సిబ్బందితో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసున్న అధికారి నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ . ఫజులుల్లా గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1గా పదోన్నతి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇలాగే మంచి సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మరెన్నో పదవులు పొందాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఆయన వెంట మధు, రమణమ్మ, ఆరావలి,మున్సిపల్ కార్మికులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

**- తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ దార అంకయ్య**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** అందరూ కలిసికట్టుగా గురువారం ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. మండలంలోని కురుకుండ గ్రామంలో పల్లెనిద్ర, జలజీవన్ మిషన్ పథకం, సిసిరోడ్లు ప్రారంభోత్సవానికి, శిలాఫలకాలు ఆవిష్కరణలకు కురుకుండ గ్రామానికి ప్రారంభోత్సవానికి వస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంకు ఘన స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య కోరారు.

## వేణుగోపాల్ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు గోడ పత్రికను ఆవిష్కరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయంలో ఈనెల 18 నుండి 27 వరకు బ్రహ్మోత్సవాలు సంబంధించి వేణుగోపాల్ స్వామి ఆలయంలో బుధవారం రాత్రి డిప్యూటీ ఈవో నాగరత్న గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవి ఆలయ అధికారి సురేష్ కుమార్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు శబరి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, ప్రేరణ తోనే..ప్రభుత్వ ఉద్యోగం

**-డిఎండబ్ల్యూఓ కె.చెన్నారెడ్డి**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ ప్రేరణతోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.చెన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నారాయణపురం లోని శ్రీ ప్రజ్ఞ స్టడీ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను బుధవారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మైనారిటీ విద్యార్థుల హాజరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మైనారిటీ అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ ఫ్రీ ఎక్సమ్ కిట్ అందరికీ పంపిణీ చేసిన అనంతరం మైనారిటీ విభాగంలో టెట్ స్టేట్ టాపర్ అయినటువంటి చాంద్ భాషాను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతి శ్రీ ప్రజ్ఞ ఫ్రీ కోచింగ్ సెంటర్గా ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు ఎలా చదవాలి,పరీక్షల్లో ఎదురయ్యే సవాలను ఎలా అధిగమించాలో ఆయన వివరించారు.సంస్థ కల్పిస్తున్న కోచింగ్ మోడల్ పరీక్షల ద్వారా మంచి ఉపయోగమని, అందరూ దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ కోటపాటి హరి బాబు మాట్లాడుతూ ప్రణాళిక అధిక మోడల్ ప్రశ్నల సాధన తో పాటు ఈ తక్కువ సమయంలో ఒత్తిడిని తగ్గించే టెక్నిక్ లను వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సి.మల్లీశ్వరి, స్టేట్ ఫ్యాకల్టీ బృందంతో పాటు,సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. మోటుమల్లెల గ్రామపంచాయతీ లోని చెన్నారెడ్డిగారిపల్లెకు చెందిన వైకాపా నాయకుడు సహదేవ రెడ్డి ఇంట్లో జరిగిన వివాహ వేడుకలు సందర్భంగా నూతన వధూవరులు నిఖిలేశ్వర్ రెడ్డి, శ్రావణిలను ఆశీర్వదించారు. అలాగే సవ్వాలవాండ్లపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన విశ్వనాధ నాయుడు కర్మ క్రియల కు హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ నాగిరెడ్డి, జీవలత, వైఎస్ఆర్సీపీ నాయకులు కరీముల్లా, అల్లా బక్ను, మహబూబ్ బాషా, మంజూర్, శ్రీనాథ్ నాయుడు, ముని కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి దేవేంద్ర రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, నాగరాజ, సురేంద్ర నాయుడు, సైఫుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షకు 835 మంది గైర్హాజరు

**: ఆర్ఐఓ వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం 76 కేంద్రాలు,ద్వితీయ సంవత్సరం 33 పరీక్షా కేంద్రాలలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షకు 835 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ బోర్డు తిరుపతి జిల్లా ప్రాంతీయ తనిఖీ అధికారి వెల్లడించారు. ఈ పరీక్షలను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం,ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నము నిర్వహించడం జరిగిందన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించి 76 పరీక్ష కేంద్రాలలో 16,979 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో 723 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని,ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 33 పరీక్ష కేంద్రాలలో 1981 మంది విద్యార్థులు హాజరవ్వగా,112 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన వివరించారు.ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరానికి సంబంధించి మొత్తం 18,237 మంది విద్యార్థులు హాజరవ్వగా,835 మంది గైర్హాజరయ్యారని,మాల్ ప్రాక్టీస్ కేసులు ఏవి లేవని ఆయన అన్నారు.

## రైతు సేవ కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పథకానికి రైతుల పేర్లు వెరిఫై చేసుకోవాలి

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రాష్ట్ర స్థాయి నుంచి భూమి ఉన్న రైతుల వివరాలు వెరిఫికేషన్ చేయమని చెప్పడం జరిగిందనీ గుడిపల్లి మండల వ్యవసాయ అధికారి నాగరాజ తెలిపారు. ఇందులో భాగంగా భూమి ఉన్న రైతులందరూ కూడా రైతు సేవా కేంద్రాలలో వాళ్ళ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, రేషన్ కార్డు, మొబైల్ తీసుకునేసి వెరిఫై చేసుకోవాలని, అదేవిధంగా టాక్స్ పే చేసిన, ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ఉన్న, పెన్షన్ పొందుతున్న, రాజ్యాంగబద్ధ పదవులలో ఉన్న, డెత్ అయి ఉన్న, వారిని అనర్హులుగా గుర్తించమని చెప్పడం జరిగిందనీ, ఈ విధంగా భూమి ఉన్న వారందరినీ కూడా వెరిఫై చేసి పంపించిన తర్వాత రాష్ట్ర స్థాయి లో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన విధి విధానాల ప్రకారం వెరిఫికేషన్ చేసి అర్హత ఉన్న లబ్ధిదారులను తిరిగి రైతు సేవా కేంద్రాలకి పంపించడం జరుగుతుందనీ ,అప్పుడు అర్హత ఉన్న వాళ్ళందరికీ కూడా ఫేసియల్ ద్వారా ఈ కేవైసీ చేసుకోవాల్సిన అవసరం ఉంది కావున రైతులందరూ కూడా వారి పేర్లను వారికి సంబంధించిన రైతు సేవ కేంద్రాలలో చెక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.



## తిరుపతిలో హాఫెల్ డిజైన్ స్టూడియో ఏర్పాటు

**తిరుపతిరూరల్ మేజర్‌న్యూస్:** ఇంటీరియర్ సొల్యూషన్స్‌లో పేరుగాంచిన హాఫెల్ కొత్త ఫ్రాంచైజ్ షోరూమ్‌ను తిరుపతి లోని ఉప్పరపల్లి మెయిన్ రోడ్డు వద్ద సియున్, డబ్ల్యూ డీ ఏ డిజైన్ స్టూడియో లో హాఫెల్ షోరూమ్ ను బుధవారం హాఫెల్ హెచ్ఆర్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ డైరెక్టర్ పద్మ గుప్తా, డబ్ల్యుడిఎ డిజైన్ స్టూడియో డైరెక్టర్లు వినోద్ అగర్వాల్, మహిమా అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు తోడ్పడుతుందన్నారు. డబ్ల్యూ డీఏ డిజైన్ స్టూడియో భాగస్వామ్యం తో ఈ షోరూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఇది హాఫెల్ యొక్క ప్రీమియం ఇంటీరియర్ సొల్యూషన్స్ యొక్క సమగ్ర శ్రేణిని అందిస్తుందన్నారు. తిరుపతి యొక్క వేగవంతమైన పట్టణ అభివృద్ధి ఆధునిక, సమర్థవంతమైన అంతర్గత పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ కి హాఫెల్ షోరూమ్ అన్ని ఉపకరణాలు అందిస్తుందని చెప్పారు.

## అక్యూరసీ కలిగిన వేయింగ్ మెషీన్‌లను ఉపయోగించాలి

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్ :** అక్యూరసీ కలిగిన వేయింగ్ మిషన్లను ఉపయోగించాలని తిరుపతి లీగల్ మెట్రాలజీ, ఉప నియంత్రకులు సుబ్బారెడ్డి, సహాయ నియంత్రికులు స్వామి తెలియజేశారు. మే 20వ తేదీ ప్రపంచ మెట్రాలజీ దినోత్సవం పురస్కరించుకొని, సివిల్ సప్లైస్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఆదేశాల మేరకు ఈనెల 8 నుండి 20వ తేదీ వరకు మెట్రలజీ వార్షికోత్సవాలు సందర్భంగా బుధవారం తిరుపతిలో బులియన్ గోల్డ్ జ్యువెలరీ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులతో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. అలాగే బిల్లు నందు బంగారం రాళ్ల యొక్క బరువును వేరుగా చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు రమాదేవి, తిరుపతి బులియన్ గోల్డ్ జ్యువెలరీ అండ్ సిల్వర్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ జితేంద్ర, అసోసియేషన్ సభ్యులు, లీగల్ మెట్రాలజీ శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలలోని కత్తెరపల్లి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి హనుమంతరావు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామంలో ఉన్న ప్రతి వీధిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల అధికారి సంబంధించి టీకాలను పరిశీలించి తదుపరి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేసి కొన్ని ముఖ్య సూచనలు ఇవ్వడం జరిగినది. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుత ఉన్నటువంటి భవనాన్ని తనిఖీ చేసి బిల్డింగ్ వర్షాకాలంలో జరుగుతున్నటువంటి నీటి లీకేజీ గురించి సిబ్బందిని విచారించడం జరిగినది. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అన్ని సచివాలయంలో ప్రతి బుధవారం శనివారం చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కోటార్వేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎ. గిరి బాబు మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు వారి కుటుంబానికి, ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ అన్న రాజా, ద్వారా 20,000 రూపాయలు ఆర్థిక సహాయం మట్టి ఖర్చులకు వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, రాజా జోసఫ్ సోము శేఖర్, కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సారా ఊటను ధ్వంసం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం అటవీశాఖ అధికారులు మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన సారా ఊటను వంశం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు, కుప్పం అటవీ క్షేత్రాధికారి సూచనలతో మండల పరిధిలోని గ్రామీణ అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో మండల పరిధిలోని మోట్లచేను అటవీ ప్రాంతంలో రెండు చోట్ల అక్రమంగా నిల్వ ఉంచిన 500 లీటర్ల నాటు సారా ఊటను గుర్తించి, ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చట్ట వ్యతిరేకమని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక తరచూ నియోజకవర్గ పరిధిలోని అటవీ ప్రాంతాలలో అటవీ అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు.

# మారెమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి గంగమ్మ జాతర పురస్కరించుకొని మంగళవారం ఎలమంద్యం ఎస్సీ కాలనీ గ్రామాల్లో మారెమ్మకు అభిషేకం నిర్వహించిన స్థానిక ప్రజలు.ముందుగా గ్రామస్తులు చేసిన అంబిలను అమ్మ వారి ముందు పెట్టి తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అందులో భాగంగా ఊరి పొలిమేర్లలో పొంగలు పెట్టి అమ్మవారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది తిరుపతి గంగమ్మ జాతరను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదే రోజున మా గ్రామంలో వెలసిన మారెమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మ మారెమ్మ చల్లని దీవెనలతో మంచి వర్షాలు పడి పాడిపంటలతో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సుభిక్షంగా ఉండాలని గంగమ్మను, మారెమ్మను ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం మండలంలో చింతమాకులపల్లి పంచాయతీ బయపల్లి కాగతి పంచాయతీ ఎల్లంపల్లి రామచంద్రారెడ్డి సదానంద రెడ్డి గృహాలలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పరిగి దొన గ్రామంలో బాబు గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, జడ్పీటిసి దామోదర్ రాజు, మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు, మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలను కల్పించాలి : కలెక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పురోగతిలో ఉన్న పలు అబివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయ తీరాజ్, డ్వామా, ఎంపిడిఒలు, సంబందిత అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన సిసి రోడ్లు పనుల పురోగతి పై వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఫారం పాండ్లు నిర్మాణం, పండ్లు పూల తోటల పెంపకం, పొలాలకు ఇరువైపులచెట్లు నాటించడం, ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణలో చెట్లు నాటించే పనులు, సీసీ రోడ్లు నిర్మాణం వంటి పనులలో పురోగతి చూపాలని, ఎటువంటి అలసత్వం వహించరాదని తెలిపారు. నరేగా కింద కూలీల వేతనాలను 300 రూపాయలకు తగ్గకుండా చూడాలని తెలిపారు. లక్ష్యం మేరకు పనులను త్వరితగతిన వేగవంతం చేసి నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని అన్నారు. పలు మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయని పురోగతి చూపించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని తెలిపారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ హార్తాల్ ను జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్వదేశీ,విదేశీ కార్పొరేట్ల ప్రయోజనాలు పరమావధిగా సంస్కరణల పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం,రైతాంగం పై దాడి చేస్తోందని దీనికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను,గ్రామీణ హార్తాల్ ను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు,తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం పిలుపునిచ్చారు. బుధవారం నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం పి.వెంకటరత్నం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు,కర్షకుల ప్రయోజనాలను పక్కనపెట్టి కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తూ వారికి అనుకూలంగా చట్టాలను తీసుకువస్తోందని మండిపడ్డారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని, నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని,ఎనిమిది గంటల పని దినాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆర్. వెంకయ్య,పిఓడబ్ల్యు తిరుపతి జిల్లా కన్వీనర్ ఎం.అరుణ,ఐఎఫ్టియు తిరుపతి కన్వీనర్ పి.లోకేష్, అంగన్వాడి నాయకురాలు జె.గంగాదేవి,వెంకటస్వామి, లక్ష్మీ పాల్గొన్నారు.



# సీబీఎస్ఈ ఫలితాలలో బృందావన్ విద్యార్థుల ప్రతిభ



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మంగళవారం విడుదలైన ఇంటర్ పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో బృందావన్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని పెంచేలా చేశారని పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కరస్పాండెంట్ శైలజ కుమారి అభినందించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు యస్. రూబిన్ 500 మార్కులకు గాను 473 సాధించగా,పి.కె. సంతోష్ 467,.జయ ప్రసున్న 439, డి. డీరజ్ విఘ్నేష్ చౌదరి 415,పి జ్యోత్స్న మోనీష్ బాబు 411,ఏ. చరణ్ కుమార్ 472, సి. రెడ్డి కృష్ణ ప్రసాద్ 429,ఎన్. జీవన 428, టి.ప్రణవ్ సాయి 411, టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ శైలజా కుమారి అభినందనలు తెలియజేశారు.



# గుర్తు తెలియని మృతి దేహం లభ్యం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం నుండి నీలకంటేశ్వర స్వామి గుడికి వెళ్లే దారికి దగ్గర ఉన్న స్మశానంలో చనిపోయి పడి ఉండడం బుధవారం ఉదయం సుమారు 11-00 గుంటలు సమయంలో గుర్తించడం జరిగింది అని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక విచారణలో అతడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చంపి పడవేసినట్లు తెలియచున్నది. మృతుని యొక్క వివరములు తెలియ రాలేదు ఎవరైనా చనిపోయిన మృతిని యొక్క ఆచూకీ వివరములు తెలిసిన యెడల వెంటనే శ్రీకాళహస్తి పట్టణం పోలీసులకు సమాచారం ఇవ్వగలరు అని కోరారు.

# ప్రిన్సిపాల్ గంగాభవానికి ఉత్తమ పరిశోధకురాలు అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ వివిధ విభాగాల కోసం ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను ప్రవేశపెట్టింది.శ్రీ పద్మావతి మహి ళా విశ్వవిద్యాలయం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగా భవాని బుధ వారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకల్లో ఉత్తమ నర్సింగ్ పరిశోధకురాలు అవా ర్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నుండి అవార్డును అందుకున్నారు. గౌరవనీయులైన వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని, డిప్యూటీ రిజిస్ట్రార్లకు ఆమె తన కృతజ్ఞతలు తెలిపారు.

# తుడా చైర్మన్ దివాకర్ రెడ్డిని సత్కరించిన ఎంజీ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నూతన తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి డాలర్స్ గ్రూప్స్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి ని రేణిగుంట టిడిపి యువ నాయకుడు, వార్డు సభ్యుడు, ఎన్.ఎస్.ఐ వైస్ చైర్మన్ ఎంజిరెడ్డి మరియు మిత్ర బృందం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంజీ రెడ్డి మాట్లాడుతూ డాలర్ దివాకర్ రెడ్డి తుడా చైర్మన్ పదవి రావడం చాలా సంతోషం అని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడడానికి యువత చాలా కీలకమని అలాంటి యువతను ప్రోత్సహించడంలో దివాకర్ ముందుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల యువత బుల్లెట్ రాజా, సోమశేఖర్ రెడ్డి, పునీత్, ప్రశాంత్, బాలాజీ పాల్గొన్నారు.



# జిల్లాలో తాగునీరు, మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలి

### కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో పంచాయతీల వారీగా తాగునీటి వనరులు జిల్లా పరిషత్, వ్యక్తిగత సాముహిక మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తాగునీటి వనరులు జిల్లా పరిషత్, వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల పనులపై మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమము నందు 1,258 పనులకు గాను 1,230 పనులు పూర్తి చేయడం జరిగినది. మిగిలిన 28 పనులు 28.20 కోట్ల రూపాయలతో జూన్ నెల ఆఖరిలోపు పుర్తిచేయవలసినదిగా ఆదేశించారు. జిల్లా పరిషత్ పనులు నిర్మాణం చేపట్టడంలోగల ఇబ్బందులను డిపార్ట్మెంటు అమలు విధానంలో చేయవలసినదిగా తెలిపారు.



అంగన్వాడి విద్యాకేంద్రంలో తాగు నీరు, మరుగుదొడ్ల నిర్మాణం, పైకప్పు నీటి సంరక్షణ నిర్మాణాల పనులు పూర్తి చేయాలని అన్నారు. 948 వ్యక్తిగత మరుగుదొడ్లు మే ఆఖరు లోపు పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన చేయవలసినదిగా గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ పర్యవేక్షిక ఇంజనీరు కె.విజయ కుమార్, డీఈఈలు, ఇతర సంబంధిత అధికారు పాల్గొన్నారు.

# కడప ఫారెస్ట్ డివిజన్‌లో 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్
### ఒక మోటారు సైకిల్ స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప ఫారెస్ట్ డివిజన్‌లోని సిద్దవటం రేంజ్ పరిధిలో 9ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు స్మగ్లర్లు ను అరెస్టు చేశారు. ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ ఎం.మురళీధరరెడ్డి టీమ్ సోమవారం సాయంత్రం సిద్దవటం ఫారెస్ట్ బీటు చేరుకుంది. అక్కడ నుంచి స్థానిక అటవీ అధికారులు పెంచల్ రెడ్డి, షేక్ జాఫర్, కె. రాజేష్‌లతో కలసి నిత్యపూజ కోన వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. మంగళవారం ఉదయం గొల్లపల్లి ఫారెస్ట్ సెక్షన్, ఎస్.రాజాంపేట సమీపంలో ఒక మోటారు సైకిల్ కనిపించింది. పోలీసులు అక్కడకు చేరుకునే సరికి అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని పట్టుకుని చుట్టుపక్కల పరిశీలించి చూడగా 9 ఎర్రచందనం దుంగలు లభించాయి. కడప జిల్లాకు చెందిన వారిని అరెస్టు చేసి ఎర్రచందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి వారిని విచారించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# స్విమ్స్‌లో మరింత ఉన్నతంగా వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

అత్యధికంగా ఉన్నారని తెలిపారు. స్విమ్స్‌లో భవిష్యత్ తరాలకు సరిపడేలా ప్లాన్ ప్రకారం నూతన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని, అంకాలజీ, చిన్న పిల్లల హెల్త్ కోసం నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అంకాలజీని లెవన్ వన్ సెక్టార్‌గా తీసుకెళ్లేందుకు, స్విమ్స్‌లో ఫ్యాకల్టీ సమస్య, మానవ వనరులు, మౌళిక సదుపాయాల కల్పన, నిర్మాణాలు, నిధుల సమీకరణ, స్వచ్ఛంగా వచ్చే నిపుణులైన వైద్యుల సేవలు తదితర అంశాలు, సమస్యల పరిష్కారం కేసం ఎక్స్ ఫర్ట్ కమిటీ వేశారని, ఈ కమిటీ ఇచ్చిన నివేదికపై జనరల్ కౌన్సిల్ చర్చించామన్నారు. అంతకుముందు టిటిడికి అనుబంధంగా ఉన్న స్విమ్స్‌లోని అత్యాధునిక వైద్య పరికరాలతో నిర్మితమవుతున్న క్యాన్సర్ భవానాన్ని టిటిడి ఛైర్మెన్ పరిశీలించారు. 391 పడకలు గల నూతన క్యాన్సర్ భవనాన్ని, అందులోని 5 ఆపరేషన్ థియేటర్లను, పరికరాలను పరిశీలించారు. స్విమ్స్ కార్డియో థొరాసిక్ విభాగంలో శస్త్ర విభాగంలో చికిత్స పొందుతున్న కర్నూలు జిల్లా మంత్రాలయం కు చెందిన అన్నాభాయ్ (24 సంవత్సరాలు), ప్రకాశం జిల్లా రామాయపాలెం గ్రామానికి చెందిన బి.బన్సికా (2 సంవత్సరాలు) ఆరోగ్యం, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా కలిగిరి, కడప జిల్లా ఓబుళవారిపల్లి, చిత్తూరు జిల్లా పాలసముద్రం, తిరుపతి జిల్లా కాళహస్తి ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ రకాల రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఫర్ట్ కమిటీ ఛైర్మన్ డా.ఐ.వి.సుబ్బారావు, సభ్యులు డా. జెఎస్ఎన్ మూర్తి, తేజోమూర్తుల రామోజీ, డా. చెన్నంశెట్టి విజయ్ కుమార్, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ ఎన్.సదాశివరావు, జేఈఓ వి.వీరబ్రహ్మాం, సీఈ సత్యనారాయణ హాజరుకాగా వర్చువల్‌గా హెల్త్ స్పెషల్ సిఎస్ ఎం.టి. కృష్ణబాబు, టిటిడి బోర్డు మెంబర్ సుచిత్రా ఎల్లా, ఎండోమెంట్ సెక్రటరీ వినయ్ చంద్ తదితరులు హాజరయ్యారు.

# సమష్టి కృషితో 1600 మంది ఉపాధి సాధన

### ఎంబీయూ ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** యాజమాన్యం అధ్యాపక బృందం తల్లిదండ్రులు విద్యార్థుల సమిష్టి కృషితో 1600 మంది ఉపాధి సాధించటం ఎంతో గర్వంగా ఉందని ఎం బి యు ప్రో ఛాన్సర్ మంచు విష్ణు అన్నారు. చంద్రగిరి మండలం, ఎరంగంపేట సమీపంలోని మోహన్ బాబువిశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా సాధకుల దినోత్సవం (అచీవర్స్ డే)ను నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి అతిథులకు పేరుపేరునా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంచు విష్ణు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాద సన్నిధిలో శ్రీవిద్యానికేతన్ పాఠశాలగా ప్రారంభమై మోహన్‌బాబు విశ్వవిద్యాలయం స్థాయికి అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్రం నుంచే కాక దేశ విదేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించడం కోసం వస్తున్నట్లు వివరించారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులలో చదువుకున్న వారు క్యాంపస్ లోజరిగే వివిధ కంపెనీ జాబ్ మేళాలలో ఉద్యోగ అవకాశాలు పొందటం విశ్వవిద్యాలయం యొక్క ఘనతకు మారుపేరు అన్నారు. టాలెంట్ ఎక్విజేషన్ ఏటి అండ్ టి రీజినల్ లీడర్ పద్మజా సాయిరాం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వివిధ కోర్సులు కలిగిన విశ్వవిద్యాలయం ఉండటం విద్యార్థుల అదృష్టంగా భావించవచ్చు అన్నారు. విశ్వవిద్యాలయ యాజమాన్య కృషి ఫలితంగా 160 వివిధ ప్రముఖ కంపెనీలలో మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో చదివిన 1600 మంది ఉద్యోగ అవకాశాలు పొందటం ఎంత గొప్ప విషయమన్నారు.

ఎల్టిఐ మైండ్ ట్రీ ప్రిన్సిపాల్ డైరెక్టర్ హరి విశ్వనాథన్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు కల్పించడం సామాన్యమైన విషయం కాదన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేందుకు కృషి చేస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఈ క్రమంలోనే నేస్కం డైరెక్టర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదివి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న వారిని సన్మానించిమెమొంటోలు అందించారు. సమావేశంలో పాల్గొన్న అందరికీ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య సారథి వోట్ అఫ్ థాంక్స్ తెలియజేశారు. ఇండోర్ స్టేడియం నుంచి ఎం బ్లాక్ వరకు విద్యార్థులు సాంప్రదాయ బ్యాండ్ మేళా లతో పుష్ప వర్షం కురిపిస్తూ, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయంలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, డీన్లు, శాఖాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## పశు వైద్య కళాశాలను సందర్శించిన "విసిఐ" బృందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** మూడు రోజులపాటు తనిఖీ నిమిత్తం విచ్చేసిన వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (విసిఐ) సభ్యుల బృందం(డాక్టర్ తంగై వేలు, డాక్టర్ ఎస్పీ అవండ్కర్) బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలను సందర్శించారు. తనిఖీల్లో భాగంగా వైద్య కళాశాలలోని 10 విద్యా విభాగాలను సందర్శించి అధ్యాపకుల నియామక పరిస్థితులు వసతులు అలాగే విభాగీయ మౌలిక సదుపాయాలను, విద్యా ప్రమాణాలను అదేవిధంగా నిర్వహణలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా రెండవ రోజు గురువారం క్లినిక్స్,శస్త్ర చికిత్స, ప్రసూతి శాస్త్రం, అలాగే వైద్య విభాగాలను సందర్శించనుంది. అదనంగా రాష్ట్రస్థాయి డయాగ్నస్టిక్ ల్యాబ్, హాస్టల్లో మరియు క్రీడా సముదాయాన్ని కూడా పరిశీలించనున్నారు. ఈ పరిశీలన విద్యార్థులకు లభిస్తున్న వైద్య శిక్షణ నివాస సౌకర్యాలు మరియు ఇతర అనుబంధ వనరుల నాణ్యతను అంచనా వేయడమే లక్ష్యంగా ఈ తనిఖీ కొనసాగనుంది. ఈ సందర్శన ముఖ్య ఉద్దేశం..విద్యా ప్రమాణాలు, అలాగే సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టబడిందని పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య తెలిపారు.

## కాకర్ల ఉదయ్ కుమార్ కర్మ క్రియల్లో దేవస్థానం మాజీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నాయుడు బిల్డింగ్స్ గోపాల వనం కాకర్ల ఉదయ్ శేఖర్ చౌదరి కర్మ క్రియలులో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు హరినాథ్ నాయుడు, ముగ రాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనారాయణ కర్మ క్రియల్లో దేవస్థానం మాజీ చైర్మన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో వెంకటనారాయణ చౌదరి కర్మ క్రియలు కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు హరినాథ్ నాయుడు, ముగ రాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి అందరినీ చల్లగా చూడమ్మా

**- శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బి.పి.అగ్రహారం గంగమ్మ జాతర సందర్భంగా మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులు శ్రీకాళహస్తి ప్రజలందరిపై ఉండాలని శ్రీకాళహస్తి చరిత్రలో మొట్టమొదటిసారిగా మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో శ్రీకాళహస్తి ప్రజలందరూ సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు ఇవ్వడం మొదలుపెట్టాము అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ద్వారా అనునిత్యం శ్రమించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, ఆర్కార్ట్ శంకర్, మున్నా రాయల్, లక్ష్మీపతి రెడ్డి, సెన్నీర్ కుప్పం శేఖర్, సుబ్రమణ్యం, జయ కృష్ణ రెడ్డి, వెంకట మునిరెడ్డి, కందయ్యా ,నాగేందర్ రెడ్డి,హరి ప్రసాద్, నాగార్జున్ గౌడ్, రవితేజ గౌడ్,జ్ఞాన ప్రసాద్, అభినయ్, మోహన్, ముని రామ్, ఉత్తరాజి శరవణ కుమార్, సిరాజ్ భాష,పులి రామచంద్ర, పెరుమాళ్ చౌదరి, జీవీకే రెడ్డి, కార్తీక్ యాదవ్, మహమ్మద్, యాకూబ్, సురేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ.పి.ఆర్.జే.సి-2025 ఫలితాల్లో.. విశ్వం స్కూల్ విజయభేరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయిలో 2025 విద్యా సంవత్సరంలో ఏ.పి.ఆర్. జే.సి.(ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ )ప్రవేశానికి ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాల్లో స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం విద్యా సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులతో పాటు స్టేట్ టాప్ 10 లోపు 4 ర్యాంకులు సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు.వీరిలో వై. దేదిప్యా(హెచ్ టి నెం:2561910007) రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంకు, కే.ముని రూపేష్ (హెచ్ టి:2561910005) రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు, జే.అంజలి(హెచ్ టి నెం:2561910004) రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు,మనీషా(హెచ్ టి నెం:2561910003) రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు.వీరితో పాటు రేవంత్,అబ్దుల్ ఖాదర్, యోగి,సమత, దేదీప్య, భవ్య శ్రీ,గీతిక,రోషన్, ట్వింకిల్,సంతోష్, భువన, కార్తికేయాలు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. 2025 పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ కు శిక్షణ పొందిన విద్యార్థులు 100 శాతం అర్హత సాధించడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు. ఎం.కావ్య శ్రీ(హెచ్ టి నెం: 4041309) 117/120 మార్కులతో బాలికల విభాగంలో జిల్ల స్థాయి టాప్ ర్యాంకు సాధించి విజయకేతనం ఎగురవేశారు. కిమ్య శ్రీ 116/120,కే.నిత్య శ్రీ,114/120,అబ్దుల్ ఖాదర్ 113/120,సుజిని రెడ్డి, చాతుర్యా,రాజకుమారి 112/120, ఎన్.రోషన్ 111/120, చేతన్ రెడ్డి 110/120,జస్మిత 109/120 మార్కులతో జిల్లా స్థాయి టాప్ 10




మార్కులతో అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డా:యన్.విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలియజేశారు, గత 35 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగి రాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తున్నటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలియజేశారు.స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం "విశ్వం" విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

## చౌడేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలోని పెద్దమల్లెల గ్రామపంచాయతీలో వెలసిన చౌడేశ్వరీ అమ్మవారిని మాజీ మంత్రి పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. బాణా సంచాలు కాల్చి, హారతులతో ఆహ్వానం పలికారు. పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ పెద్దిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ నాగిరెడ్డి, జీవలత, వైఎస్ఆర్సీపీ నాయకులు చెంచురెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి,



వెంకటరమణ రెడ్డి, రామనారాయణ రెడ్డి, నూలు చిన్న రెడ్డెప్ప, ప్రేమానందం, వెంకటరత్నం, నీరజాక్షులు నాయుడు, హరి, గురు, అమరనాథ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

**కుప్పం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన రాజశేఖర్ ను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఏపిఈడబ్ల్యూఐడిసి అధ్యక్షులను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంల సహకారంతో ఏపిఈడబ్ల్యూఐడిసి అధ్యక్షులుగా రాజశేఖర్ నియమితులు కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం తగిన గుర్తింపును ఇచ్చి, సముచితస్థానాన్ని కల్పిస్తుంది అనడానికి ఇది ఒక తార్కాణమన్నారు. అలాగే రాజశేఖర్ భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపినాథ్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, కుమ్మరి శాలివాహన సాధికార కమిటీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఓడియార్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటి సభ్యులు కన్నన్, రాజారామ్, మంజునాథ్, కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, స్థానిక నాయకులు ఆర్ముగం, రవి, సురేష్, నాగేంద్ర, లోకానథం, గిరి, శివ, నాట్టర్ శీన, కదిరిప్ప, బాలాజీ, బిజెపి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు మేజర్ న్యూస్:** మాజీమంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలోని పుంగనూరు మండలంలో బుధవారం పర్యటించి పలు కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయనకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు మండలంలోని రాజకీయ పరిస్థితులపై ఆయనకి నాయకులు వివరించారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

